విశాలాంధ్ర విశాఖపట్నం
ఆదివారం 7, డిసెంబర్ 2025

మహిళల అభ్యున్నతికే వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణం

- విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీ భరత్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహిళల అభ్యున్నతి, భద్రత, రక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి విశాఖపట్నం ముడసర్లోవలో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణానికి అనుమతులను మంజూరు చేశాయని విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు ఎం.శ్రీ భరత్ పేర్కొన్నారు. శనివారం ఆయన విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవి రావు, ఆంధ్రప్రదేశ్ కోపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత లతో కలిసి జోన్ 2, 13వ వార్డు ముడసరలోవ పైనాపిల్ కాలనీ లో ఏపీ ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయం సమీప ప్రాంతంలో స్కీమ్ ఫర్ స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ 2024-25" పథకం కింద గ్రేటర్ విశాఖపట్నం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ 63 కోట్ల 73లక్షల అంచనా వ్యయంతో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ విశాఖ నగరంలో పరిశ్రమలు ,కంపెనీలు ఎక్కువగా ఉన్నందున ఉద్యోగం చేసే మహిళలు అధికంగా ఉన్నారని, వారి భద్రత, రక్షణ దిశగా కేంద్ర బడ్జెట్లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ విశాఖ నగరానికి 3 వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ లను మంజూరుకు సహకరించారన్నారు. కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవిరావు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, 13వ వార్డ్ కార్పొరేటర్ కెల్ల సునీత, 10వ వార్డు కార్పొరేటర్ మద్దెల రామలక్ష్మి, జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పీవీ సత్యనారాయణ రాజు, 2వ జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, పర్యవేక్షక ఇంజనీర్లు ఏడుకొండలు, శాంతిరాజు, ఏపీ ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ విమల పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర - విశాఖ: బాబా సాహెబ్ అంబేద్కర్ చిన్నతనం నుండీ కుల వివక్ష పోవాలన్న ఆలోచనతో ఉన్నత చదువులు చదువుకొని భారత రాజ్యాంగలో దళితులు, ఆదివాసీలు, గిరిజనులు, మైనార్టీలు, బీసీ కులాలకు సామాజిక న్యాయం కోసం రాజ్యాంగంలో అనేక అంశాలు పొందుపరిచారని సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ రహిమాన్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సిపిఐ విశాఖ జిల్లా సమితి ఆధ్వర్యంలో దాబా గార్డెన్స్‌లోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్, భజరంగ్ దళ్, విశ్వ హిందూ పరిషత్, భావ జాలంతో పాలన సాగిస్తోందని అన్నారు. ఒకే దేశం, ఒకే మతం, ఒకే దేశం, ఒకే పన్ను, ఒకే దేశం, ఒకే ఓటు అనే మనువాద భావజాలంతో వ్యవహరిస్తోందని విమర్శిం చారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని ప్రాణ త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలో కొనసాగిం చాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చి కార్మిక హక్కుల్ని హరించేందుకు పూనుకుందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు కె.సత్యనారాయణ, పి.చంద్రశేఖర్, ఎంఏ.బేగం, ఎన్.నాగభూషణరావు, జిల్లా సమితి సభ్యులు ఏ.దేవుడమ్మ, సిహెచ్. కాసుబాబు. ఎన్.అప్పన్న, వి.నల్లయ్య, జి.కాసుల రెడ్డి, వి.పుష్పలత, ఏ.ఆదినారాయణ, దుర్గారావు, గురిపిల్లి కాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీరాం రాంజీ అంబేద్కర్ ప్రముఖ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, సంఘ సంస్కర్త, నైతికత గల రాజకీయ నేత అని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు మరుపిళ్ల పైడిరాజు పేర్కొన్నారు. శనివారం జీవీఎంసీ 7వ వార్డు మల్లయ్యపాలెంలో అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా అయన విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం, కుల నిర్మూలన కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేశారని అన్నారు. 1990లో భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నను అంబేద్కర్ మరణానంతరం ప్రకటించిందని, భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మధురవాడ మాజీ సర్పంచ్ కుడితి రామారావు, సిపిఐ ఏరియా కార్యదర్శి వి.సత్యనారాయణ, పార్టీ నాయకులు జి.వేళంగినిరావు, ఎంఎస్ పాత్రుడు, ఎస్.ఆదినారాయణ, డి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: మల్కాపురం సీపీఐ గ్రామ మండలి కార్యాలయంలో శనివారం దళిత హక్కుల పోరాట సమితి డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కార్యదర్శి గుడాల రాంబాబు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కాంద్రేగుల సత్యాంజనేయ పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కోసం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత కుల పోరాట సమితి విశాఖ జిల్లా నాయకులు, కార్యకర్తలు మండే సత్యనారాయణ, టి.కామేశ్వరరావు, బి.వెంకట్, డి.గణపతి, బయ్యరత్నం తదితరులు పాల్గొన్నారు.

గాజువాక: దేశంలోని ప్రజలందరికీ రాజ్యాంగ హక్కులు కల్పించిన మహనీయుడు స్వర్గీయ డా.బి.ఆర్ అంబేద్కర్ అని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి, 72వ వార్డు కార్పొరేటర్ ఏ.జె.స్టాలిన్ అన్నారు. బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు శనివారం గాజువాక వంద అడుగుల రోడ్డులో గల అంబేద్కర్ పార్కులో ఘనంగా జరిగాయి. అంబేద్కర్ విగ్రహానికి కార్పొరేటర్ స్టాలిన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం అంబేద్కర్ నిరంతరం కృషి చేసారని కొనియాడారు. భారత రాజ్యాంగం రచించి ప్రజలకు మౌలిక హక్కులు కల్పించిన మహనీయుడు స్వర్గీయ డా.బిఆర్ అంబేద్కర్ అని ,ఆయనను ఈ సందర్భంగా స్మరించుకోవడం మన బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ, నియోజక వర్గ నాయకులు పి.దుర్గా రావు , అప్పారీ విష్ణు మూర్తి , టి.చంద్ర శేఖర్ , 71వ వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు, సీరట్ల వాసు, మాజీ కౌన్సిలర్ పప్పు రాజా రావు, టీడీపీ వార్డు అధ్యక్షులు ఏ.లక్ష్మన్ రావు, దళిత సంఘాల నాయకులు కొల్లి దేముడు, మండే సత్యనారాయణ, ఈశ్వర్ రావు, కె.ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

భీమిలి: భారత రాజ్యాంగ నిర్మాత డా బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా జీవీఎంసీ రెండో వార్డు మామిడిపాలెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగింది. నూతన విగ్రహాన్ని వి.వెంకట రమణ, వి.రాంబాబు (లెట్) గుండాసు మధు నాయుడు ధన సహాయం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు డాక్టర్ వి.నర్సింగ్ రావు, యునైటెడ్ ఇండియన్ ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజర్ వి.చైతన్య పాల్గొనటం జరిగింది. అనంతరం వారి చేతుల మీదుగా విగ్రహ ఆవిష్కరణ జరిగింది. అంబేద్కర్ ఒక కులానికో, మతానికో, ఒక వర్గానికో నాయకుడు కాదని అతన్ని ఒక జాతి నాయకుడుగా అభివర్ణించడం సరికాదన్నారు. భారత రాజ్యాంగం లిఖించి దేశంలో తానొక మహోన్నత శక్తిగా ఎదిగిన జాతీయ నాయకుడు అని దా నర్సింగ్ అన్నారు. కార్యక్రమంలో వి.వెంకటరమణ, అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు వి.రాంబాబు, బి.సాయి కుమార్, ఆర్.భార్గవ, వి.అశోక్, యు.గణేష్, పి.బంగారాజు, ఎన్. శంకర్, వి.మురళీ, టీ.మనోజ్, వి.శివ శేఖర్, బి.హరి ప్రసాద్, వి.ఆనంద్ కుమార్, వి.అప్పలరాజు, వి.హరి పాల్గొన్నారు.

తగరపువలస: జి ఆర్ భవన్లో డాక్టర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాలు సీపీఐ నేత కొండపు ఈశ్వరరావు అధ్యక్షతన జరిగాయి. ఈ కార్యక్రమంలో ఈశ్వరావు మాట్లాడుతూ అంబేద్కర్ మన భారతదేశంలో పుట్టడం మనకి గొప్ప గర్వకారణం అని రాజ్యాంగం నిర్దేశం చేసిన మహనీయులని కొనియాడారు. దేశంలో అణగారిన వర్గాలు దళితులు బడుగు వర్గాలకి ఆశాజ్యోతి గా ఆయన నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాంబాబు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మనకి మన దేశానికి గొప్ప గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మోర అప్పలరాజు, రామ్ పైడి, నూలు ఆదినారాయణ, వీర్రాజు, సన్యాసమ్మ, చిల్లా నరసింహులు, మామిడి సన్యాసిరావు, ముత్యాలు అప్పారావు, రాము, సిహెచ్ అప్పారావు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను సమర్థంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ఓటర్ల జాబితా సమగ్రతను కాపాడటానికి కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన విధానాల ప్రకారం జిల్లాలో ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను సమర్థంగా నిర్వహించాలని జిల్లా అధికారులను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ ఆదేశించారు. ముందస్తు ఎస్.ఐ.ఆర్. నేపథ్యంలో బాధ్యతగా వ్యవహరించాలని, ఒత్తిడికి గురికాకుండా ప్రణాళికా యుతంగా విధులు నిర్వర్తించాలని చెప్పారు. శనివారం జిల్లాలో పర్యటించిన ఆయన కలెక్టరేట్ మీటింగు హాలులో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, ఈఆర్వోలు, ఏఆర్వోలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వివిధ అంశాలపై సూక్ష్మంగా సమీక్షించిన ఆయన ఓటర్ల జాబితా విధానంలో భాగంగా నిర్వహించే మ్యాపింగ్ ప్రక్రియను పక్కాగా చేపట్టాలని సూచించారు. ఓటరు జాబితాలో వారి పేర్లు, తండ్రి/తల్లి పేర్లను ధృవీకరించడానికి 2002 సంవత్సరం ఓటరు జాబితాను పరిశీలనలోకి తీసుకోవాలన్నారు. 2002 జాబితాను 2025 నాటి జాబితాతో సరిపోల్చి వివరాలను నమోదు చేసుకోవాలని, ఆయా పోలింగ్ స్టేషన్, నియోజకవర్గం వారీగా ఓటర్ల వివరాలను మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో చేపట్టిన ప్రక్రియలో భాగంగా ఇప్పటి వరకు 24.54 శాతం మ్యాపింగ్ జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సీఈవోకు వివరించారు. ఈఆర్వోలు సంగీత్ మాధుర్, దయానిధి, సుధాసాగర్, మధుసూధన్, సునీత, శేషశైలజ, జ్ఞానవేణి, పలువురు ఏఈఆర్వోలు సమావేశంలో పాల్గొన్నారు.

గీతంలో డెమ్‌కాన్-25 సదస్సు ముగింపు

విశాలాంధ్ర - మధురవాడ: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని జిమ్సర్ ఆసుపత్రి వేదికగా జరుగుతున్న డెమ్‌కాన్-2025 జాతీయ సదస్సు శనివారం ముగిసింది. డిమెన్షియా నివారణ, చికిత్స, అవగాహన కోసం పనిచేస్తున్న జాతీయ స్థాయి స్వచ్ఛంద సంస్థ డిమెన్షియా ఇండియా అలయన్స్, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్(జిమ్సర్) ఆసుపత్రి, స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్, నిమ్ హేన్సు-సెంటర్ ఫర్ బ్రెయిన్ రీసెర్చ్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ బిహేవియర్ అండ్ అల్మెడ్ సైన్సెస్, ప్రభుత్వ మానసిక ఆరోగ్య సంస్థ సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహించాయి. ముగింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎమ్.శ్రీభరత్ ముఖ్య అతిధిగా హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో డిమెన్షియా పట్ల అవగాహనతో పాటు బాధితలకు చికిత్స అందించే విస్తృత యంత్రాంగం అవసరమన్నారు. గీతం ఆసుపత్రిని డిమెన్షియా ఫ్రెండ్లీ ఆసుపత్రిగా తీర్చి దిద్దుతామన్నారు. కార్యక్రమంలో డిఐఏ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ రమణి సుందరం, ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎన్.ఎస్.రాజు పాల్గొన్నారు.

భారత్ ఘన విజయం.. సిరీస్ కైవసం

విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం: దక్షిణాఫ్రికాతో జరిగిన చివరి మ్యాచులో టీమ్ ఇండియా 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్కు దిగిన సఫారీలు 270 రన్స్ చేయగా ఇండియా మరో 10.1 ఓవర్ల ఉండగానే టార్గెట్ ఛేదించింది. రోహిత్(75), జైస్వాల్ (116లి) తొలి వికెట్కు 155 పరుగులు జోడించారు. హిట్ మ్యాన్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన కోహ్లి(65లి)తో జైస్వాల్ భారత్ కు విజయాన్ని అందించారు. దీంతో భారత్ జట్టు 2-1 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది.

అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారిని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ, ప్రముఖ సంగీత దర్శకుడు శివమణి తదితరులు దర్శించుకున్నారు. వీరికి డిప్యూటీ కమిషనర్, ఇన్‌చార్జ్ కార్యనిర్వహణాధికారి సుజాత, డిప్యూటీ ఈఓ రాధ, సహాయ కార్యనిర్వహణాధికారి తిరుమలేశ్వరరావు, పూల మాలలు వేసి ఘన స్వాగతం పలికారు. అర్చక స్వాములు పూర్ణ కుంభంతో ఆహ్వానం పలికారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. ఇన్‌చార్జ్ కార్యనిర్వహణాధికారి స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్ర పఠం, తీర్ధ ప్రసాదాలు అందజేశారు. హెూం మంత్రి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయంలో ఏర్పాట్లు పరిశీలించారు.

స్త్రీలకు 50 శాతం రిజర్వేషన్ కోసం అంబేద్కర్ పోరాటం

మాజీ ఐఏఎస్ అధికారి ఆర్.సుబ్బారావు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: మహిళలకు 50% రిజర్వేషన్ కల్పిస్తే దేశం బాగుపడుతుందని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశించారని, అది సాధ్యం కాకపోవడంతో న్యాయశాఖ మంత్రిత్వానికి రాజీనామా చేశారని మాజీ ఐఏఎస్ అధికారి ఆర్.సుబ్బారావు తెలిపారు. శనివారం అంబేద్కర్ భవన్లో జరిగిన సనాతన ధర్మం- అంబేద్కర్ ఆలోచనలు అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహిళకు 50 శాతం రిజర్వేషన్ వల్ల దేశం బాగుపడుతుందని ఆశించినప్పటికీ సాధ్యం కాలేదని, అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ అంగీకరించినప్పటికీ పార్లమెంటు ఒప్పుకోక పోవడంతో రాజీనామా చేశారన్నారు. బీసీలకు ఆర్టికల్ 340 ద్వారా న్యాయం చేశారన్నారు. తాను హిందువుగా మరణించనని పేర్కొన్న అంబేద్కర్ 1956 అక్టోబర్లో బౌద్ధం స్వీకరించారన్నారు. బౌద్ధాన్ని స్వీకరించి జ్ఞానవంతమైన జీవితాన్ని కొనసాగించా రన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జేవీ ప్రభాకర్ మాట్లాడుతూ సమాన హక్కులు, దేశ సంపద కూడా సమానంగా పంచాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చుకుం డానే భ్రష్టు పట్టిస్తున్నారు అన్నారు. ఏ ఎం ఎస్ అధ్యక్షులు బి.కళ్యాణ రావు మాట్లాడుతూ పురాతన కాలంలో సనాతన ధర్మాన్ని అమలు చేస్తూ మతాల మధ్య ,మనుషుల మధ్య చిచ్చు రేపారు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్బయ్య డాక్టర్ జయరాజ్ ఏఎంసి గారి సత్యనారాయణ, అలమండ ప్రసాద్, ఎస్.రాజులు, తాడి కాంతారావు, గౌతమ్ బాబు, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

చైతన్య మహిళా కళాశాలలో మెడికల్ క్యాంప్

విశాలాంధ్ర - పెదగంట్యాడ: చైతన్య మహిళా కళాశాల, చైతన్య నగర్ ఎన్.ఎస్. సి గ్రేడ్ -2 వారి ఆధ్వర్యములో మెడికవర్ విశాఖ పట్నం వారి సహకారముతో 75వ వార్డు పరిధిలోని నడుపూరు ఉన్నత పాఠశాల లో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించే వారు అభినందనీయులు అని యువతలో సేవా భావం పెంపొందించే ఉద్దేశముతో ఈ కార్యక్రమం నిర్వహించిన చైతన్య మహిళా కళాశాల యాజమాన్యానికి, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య మహిళా కళాశాల సిబ్బంది, మెడికవర్ హాస్పిటల్ సిబ్బంది, స్తానిక నాయకులు బస అప్పల రెడ్డి, గొందేసి అప్పారావు, కాకినాడ అప్పల రాజు, దుర్గారావు, దొమ్మేటి సోము నాయుడు, శ్రీముసిరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఫిషింగ్ హార్బర్‌లో వ్యక్తిపై హత్యాయత్నం

ఎఫ్ఐఆర్‌పై స్పందించని పోలీసులు

విశాలాంధ్ర - వన్ టౌన్: ఫిషింగ్ హార్బర్ గేటు సమీపంలో ఓ వ్యక్తిపై హత్యాయత్నం జరిగింది. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతూ చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడు తున్నాడు. దాడి చేసిన వారు మాత్రం దర్జాగా తిరుగుతున్నారు. మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరని కాలర్ ఎగరేస్తున్నారు. వన్ టౌన్ పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై బాధితుడి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిసెంబర్ 2వ తేదీ సాయం కాలం 6 గంటల ప్రాంతంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. 46 ఏళ్ల చాకిపల్లి ఎర్రయ్య (తండ్రి కొర్లయ్య)ను 'చిన్న', బుచ్చియ్యా అనే ఇద్దరు వ్యక్తులు ఫిషింగ్ హార్బర్ గేటు వద్ద అడ్డగించి, హత్యాయత్నానికి పాల్పడ్డారని బాధితుడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. తీవ్ర గాయాలపాలైన ఎర్రయ్యను మెరుగైన చికిత్స కోసం కేజీహెచ్ హాస్పిటల్‌కు తరలించారు. ఆసుపత్రి వర్గాలు అతని పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో, అతని పిల్లలు, బంధువులు కన్నీరుమున్నీర వుతున్నారు. ఈ దాడిపై వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు నామమాత్రంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి, నిందితులను అరెస్ట్ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని బాధితుడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదు తీసుకున్న ఎస్ఐ నాగిరెడ్డి లక్ష్మణ్ ఇటువంటి చర్యలు గాని భరోసా గాని ఇవ్వకపోగా మేమేం చేయాలో మీరు చెప్పక్కర్లేదంటూ దురుసుగా సమాధానం చెప్పినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. తమ ఫిర్యాదుపై కనీస విచారణ కూడా జరపకుండా, పోలీసులు కేవలం ఎఫ్ఐఆర్ నమోదుతోనే సరిపెట్టి, నిందితుల పట్ల సానుకూల ధోరణితో ఉన్నారన్న రని బాధితులు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తర్వాత అరెస్టులు ఉండవా? కేవలం బాధితుడు చనిపోతేనే చర్యలు తీసుకుంటారా? అని నిందితులు మాకు భయం పుట్టిస్తున్నా పోలీసులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. న్యాయం కోసం ఫిర్యాదు ఇచ్చిన వారి పైనే బెదిరింపులకు గురికావడం దారుణం అని, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, నిందితులపై చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నారు.

అబాకస్ వేదిక్ మాథ్స్‌లో యూనిక్ స్కూల్ విద్యార్థుల విజయదుంధుభి

విశాలాంధ్ర - పెందుర్తి : స్థానిక యూనిక్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు, విజయనగరంలో విశ్వం ఎడ్యుటెక్ సంస్థ నిర్వహించిన జోనల్ స్థాయి అబాకస్, వేదిక్ మాథ్స్ పోటీలలో విజయదుంధుబి మోగించారు. జోనల్ స్థాయి వేదిక్ మాథ్స్ మొదటి బహుమతి టీ.నవీన్, 9వ తరగతి, అబాకస్ లెవెల్ 4లో మొదటి బహుమతి లిఖితశ్రీ, అబాకస్ లెవెల్ 3 లో మొదటి బహుమతి ఛాయశ్రీ, సీనియర్ కేటగిరీ వేదిక్ మాథ్స్ లో రెండవ బహుమతి ఆదిత్య, జూనియర్ అబాకస్ లో రెండవ స్థానంలో అంజుమ్ గెలిచి యూనిక్ స్కూల్ సత్తా చాటారు. విద్యార్థులకు చక్కటి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు విశాలాక్షి మేడం, హరిలను పాఠశాల ప్రిన్సిపాల్ కోనేటి ఆదినారాయణ ఘనంగా సత్కరించారు. అలాగే విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఆయన అభినందనలు తెలియజేసారు.

క్రికెట్ స్టేడియం వద్ద బ్లాక్ టికెట్ల జోరు

14 మందిని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్

విశాలాంధ్ర - కొమ్మాది: భారత్ - సౌత్ ఆఫ్రికా 3వ వన్డే క్రికెట్ మ్యాచ్‌కు భారీ స్థాయిలో డిమాండ్ ఉండడంతో టికెట్ల కోసం క్రీడాభిమానులు స్టేడియం పరిసర ప్రాంతాల్లో ఎదురుచూడడంతో కొంతమంది టిక్కెట్లు బ్లాక్ మార్కెట్లో అమ్మకాలు జోరుగా సాగించారు. రెండు నుంచి మూడు రెట్లు అధికంగా టికెట్లను అమ్మకాలు చేశారు. ఆఫ్ లైన్ టికెట్లను బ్లాక్‌లో అమ్మకాలు చేశారు. భారీగా నగదు చేతులు మారింది. మరోపక్క బెట్టింగ్ రాయళు ్ళతో స్టేడియం పరిసర ప్రాంతాల్లో అధికంగానే కనిపించారు. చివరికి కాంప్లిమెంటరి పాస్‌లను సైతం రేటు కట్టి అమ్మకాలు సాగించారు. దీంతో పోలీసులు కొంతమందిని అదుపులోకి తీసుకున్నారు. 14 మందిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. భారీగా టికెట్లు స్వాధీనం చేసుకున్నారు.

ఎమ్మెల్యే పంచకర్లకు సిహెచ్‌సి డైరెక్టర్ కృతజ్ఞతలు

విశాలాంధ్ర - పెందుర్తి : పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఆదేశాల మేరకు జీవీఎంసీ 95వ వార్డు పరిధిలో గల పాపయ్య రాజుపాలెం ఎన్ఏడి లేఔట్ లో రోడ్డు నిర్మాణ పనులను అధికారులు త్వరిత గతిన చేపట్టడం పట్ల పెందుర్తి సామాజిక ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు బండారు వరూధిని నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై ఆగమేఘాల మీద స్పందించి వెంటనే నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఆ ప్రాంత ప్రజలు కూడా ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారని వరూధిని నాయుడు తెలియజేశారు.

అంబరాన్నంటిన క్రికెట్ క్రీడా సంబరం

దారులన్నీ స్టేడియం వైపే.... క్రీడాభిమానులతో కిక్కిరిసిన స్టేడియం...

విశాలాంధ్ర - పీఎం పాలెం: పీఎం పాలెం క్రికెట్ స్టేడియంలో క్రీడా సంబరం అంబరాన్ని అంటింది. అనేక ప్రాంతాల నుంచి క్రీడాభిమానులు శనివారం ఉదయం 10 గంటలకే స్టేడియం పరిసర ప్రాంతాలకు చేరుకున్నారు. అటు నగరం నుండి ఇటు విజయనగరం, శ్రీకాకుళం మీదగా వచ్చే జాతీయ రహదారి క్రీడాభిమానుల రాకతో అనేక జంక్షన్లో ట్రాఫిక్‌తో స్తంభించిపోయాయి. స్టేడియంలోకి వెళ్లేందుకు టికెట్లతో ఉన్న ప్రేక్షకులుగా వచ్చిన క్రీడాభిమానులు క్యూలు కట్టి గంటలు తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్నిచోట్ల పోలీసులు పాసులు, టికెట్లు ఉన్నప్పటికీ తనిఖీలు పేరిట అనేక ఇబ్బందులకు గురి చేశారు. అధిక సంఖ్యలో ఈ మ్యాచ్‌ను తిలకించేందుకు క్రీడాభిమానులు , ప్రజాప్రతినిధులు, పలువురు ప్రముఖులు హాజరు కావడంతో స్టేడియం కిక్కిరిసిపోయింది.

రికార్డ్ సృష్టించిన క్వింటన్ డికాక్

టీమిండియా-సౌతాఫ్రికా మధ్య వైజాగ్ వేదికగా మూడో వన్డే జరిగింది. ఇప్పటికే ఇరు జట్లు చెరో మ్యాచ్ గెలిచి 1-1తో సమంగా ఉన్నాయి. దీంతో ఈ మ్యాచ్ గెలిచి సిరీస్ గెలుచుకోవాలని ఇరు జట్లు పోటీ పడుతున్నాయి. తొలుత టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత్, ప్రొటీస్ జట్టును బ్యాటింగ్‌ను ఆహ్వానించింది. తొలి ఓవర్‌లోనే అర్ష్‌దీప్ సింగ్‌కు ర్యాన్ రికెల్టన్(0) రూపంలో శు భారంభం దక్కింది. అయినప్పటికీ ఇతర ఓపెనర్ క్వింటన్ డికాక్(106) అద్భుత సెంచరీతో చెలరేగాడు. టీమిండియాపై వన్డేల్లో అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాడిగా డికాక్ రికార్డు సృష్టించాడు. భారత్‌పై డికాక్‌కు ఇది ఏడో సెంచరీ. ఇంతకు ముందు ఈ రికార్డు శ్రీలంక దిగ్గజం సనత్ జయసూర్య పేరిట ఉంది. అతడు టీమిండియాపై 85 ఇన్నింగ్స్‌ల్లో ఏడు సెంచరీలు చేశాడు. అయితే క్వింటన్ డికాక్ కేవలం 24 ఇన్నింగ్స్‌లోనే ఈ ఫీట్ అందుకోవడం విశేషం. భారత్‌తో ఆడిన తొమ్మిది సార్లు 50 లేదా అంతకంటే ఎక్కువ స్కోరు చేసిన డికాక్, ఏడు సార్లు ఆ స్కోరును సెంచరీగా మలిచాడు.

భారత్ లక్ష్యం 271

టీమిండియా-సౌతాఫ్రికా మధ్య వైజాగ్ వేదికగా మూడో వన్డే మ్యాచ్ లో తొలి ఇన్నింగ్స్‌లో సౌతాఫ్రికా 47.5 ఓవర్లు ఆడి 270 పరుగులకు ఆలౌటైంది. టీమిండియాకు 271 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. తొలుత టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత్.. సౌతాఫ్రి కాను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. తొలి ఓవర్ లోనే ర్యాన్ రికెల్టన్(0)ను ఔట్ చేసిన అర్ష్‌దీప్ టీమిండియాకు శుభారంభాన్ని అందించాడు. ఆ తర్వాత మరో ఓపెనర్ క్వింటన్ డికాక్(106) అద్భుత సెంచరీతో సౌతాఫ్రికా భారీ స్కోరుగా దిశగా పయనించింది. మరో ఎండ్‌లో సఫారీ సేన కెప్టెన్ టెంబా బవుమా(48) తృటిలో హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నప్పటికీ.. డికాక్‌తో కలిసి 100 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ పార్ట్‌నర్‌షిప్‌ను జడేజా బ్రేక్ చేశాడు.

అంబేద్కర్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర - ఆనందపురం: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆనందపురం మండలం, వేములవలస జంక్షన్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఆనందపురం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమ్మెద అప్పలసూరి, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంక సత్యం, జడ్పిటిసి కోరాడ వెంకటరావు ఆధ్వర్యంలో వేములవలస ఎస్సీ కాలనీ యూత్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సభ్యులు కోరాడ వెంకట్రావు మరియు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు హాజరయ్యారు. ముఖ్య అతిథులు ఇతర నాయకులు వేములవలస జంక్షన్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వారి సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ విజిలెన్స్ ఎస్సీ /ఎస్టీ కమిటీ సభ్యులు చెన్నా సత్యం, స్థానిక నాయకులు ఉప్పాడ సీతా రాము, కోరాడ అప్పలస్వామి నాయుడు,కోరాడ రాంబాబు, ఎర్ర అప్పలనా యుడు (మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్), చందపరపు ప్రకాష్ తో పాటు స్థానిక యువత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పృధ్వీతేజ్ ఇమ్మడి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎండీ పృధ్వీతేజ్ రక్తదానం యొక్క ప్రాముఖ్యతను ఉద్యోగులకు వివరించి, ఇలాంటి సేవా కార్యక్రమాల్లో అందరూ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబిరంలో సీఎండీ పృధ్వీతేజ్ ఇమ్మడి స్వయంగా రక్తదానం చేసి, కార్పొరేట్ కార్యాలయ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా రక్తదానంలో పాల్గొనేలా స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్స్ హెచ్.ఆర్.డి డైరెక్టర్ టి. వనజ, ఆపరేషన్స్ డైరెక్టర్ టి.వి. సూర్య ప్రకాష్, ఫైనాన్స్ డైరెక్టర్ ఎస్. హరిబాబు, సీజీఎంలు వి.విజయలలిత, బి.అశోక్ కుమార్, డి. సుమన్ కళ్యాణి, జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేచురల్స్ ఐస్‌క్రీమ్ అవుట్‌లెట్ ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖపట్నం: దేశవ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిన 'నేచురల్స్ ఐస్‌క్రీమ్' విశాఖపట్నంలో తన మొదటి ఔట్‌లెట్‌ను ప్రారంభించింది. ఈ బ్రాండ్ మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెట్టింది. ఈ సందర్భంగా నేచురల్స్ ఐస్‌క్రీమ్ డైరెక్టర్ సిద్ధాంత్ కామత్ మాట్లాడుతూ దశాబ్దాలుగా నేచురల్స్ తన ఫ్రూట్ ఐస్‌క్రీములతో ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు. పండ్లు, పాలు, పంచదారతో తయారయ్యే ఈ ఐస్‌క్రీముల్లో సీతాఫల్, టెండర్ కొబ్బరి, చీకూ, క్లాసిక్ మల్లై వంటి అత్యంత ప్రాచుర్యం పొందిన రుచులు వైజాగ్ ఔట్‌లెట్‌ను సందర్శించిన వారి మదిని దోచాయన్నారు. గట్టి టెక్చర్, సహజమైన పండ్ల రుచితో ఇవి నేచురల్స్ దేశవ్యాప్త ఖ్యాతికి కారణమన్నారు. వైజాగ్‌కు నేచురల్స్‌తో చాలా కాలంగా ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ఏళ్లుగా ముంబై, హైదరాబాద్, బెంగళూరు నుంచి వచ్చే వారిని థర్మకోల్ బాక్సుల్లో నేచురల్స్ ఐస్‌క్రీములు తీసుకు రమ్మని కుటుంబాలు కోరుకునేవన్నారు. ఇప్పుడు ఈ కొత్త ఔట్‌లెట్‌తో నగర ప్రజలకు తమ ప్రియమైన ఐస్‌క్రీములను ఆస్వాదించే అవకాశం లభించిందన్నారు. ఈ ఔట్‌లెట్ వైజాగ్‌లో అత్యంత ప్రాచుర్యం పొందిన గమ్యస్థానంగా మారనుందన్నారు. ఈ నగరంలో వచ్చిన స్పందనకు ఎంతో ఆనందంగా ఉన్నామన్నారు. ఈ స్పందన, నేచురల్స్‌ను మరిన్ని నగరాలకు తీసుకెళ్లాలని ఉన్న మా విశ్వాసాన్ని మరింత బలపరుస్తుందన్నారు. మా ఫ్రూట్ - బెస్ట్ ఫ్లేవర్లు మరింత మందికి పరిచయం కావాలన్నది మా లక్ష్యమన్నారు.

క్రికెట్ స్టేడియంలో ఎకో ఫ్రెండ్లీ సెల్ఫీ పాయింట్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - పీఎం పాలెం: క్రికెట్ అభిమానుల ఉత్సాహానికి వేదికైన ఏసీఏ-వీడీసీఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, శనివారం భారత్-దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్ సందర్భంగా సరికొత్త పర్యావరణ సందేశానికి కేంద్రంగా మారింది. స్టేడియం ఆవరణలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ), స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ భాగస్వామ్యం, జీవీఎంసి సహకారంతో కలిసికట్టుగా ఎకో ఫ్రెండ్లీ సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేశాయి. ప్లాస్టిక్ రహిత నగరాన్ని నిర్మించాలనే గొప్ప లక్ష్యంతో చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమంపై అవగాహన పెంచేందుకు ఏర్పాటు చేసిన ఎకో ఫ్రెండ్లీ సెల్ఫీ పాయింట్ ను ఏసీఏ అధ్యక్షులు కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ బండారు నరసింహారావులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఈ సెల్ఫీ పాయింట్ లో ఫోటో దిగారు. ప్లాస్టిక్ రహిత నగరాన్ని నిర్మించడం వల్ల ప్రజల్లో అవగాహన పెంచడం, వారిని ఆ దిశ ప్రేరేపించడమే ఈ ఎకో ఫ్రెండ్లీ సెల్ఫీ పాయింట్ ఏర్పాటు వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశమని ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ సీ.వో.వో గిరీష్ డొంగ్రే, స్టేడియం ఇన్చార్జ్ జె.కె.ఎమ్ లతో పాటు ఏసీఏ సిబ్బంది పాల్గొన్నారు.

భాస్కర్ విద్యానికేతన్‌లో మొక్కల దినోత్సవం

విశాలాంధ్ర - పెదగంట్యాడ: 70వ వార్డు చట్టివానిపాలెం భాస్కర్ విద్యానికేతన్ పాఠశాలలో మొక్కల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల డైరెక్టర్ పాలవలస భాస్కర్ రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మానవాళికి మరియు సమస్త ప్రాణులకు మొక్కలు వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. వృక్షాలు ఎక్కువుగా వున్న ప్రాంతాల్లో సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని తెలిపారు. స్కూల్ ఆవరణలో మొక్కలు నాటి, పాల్గొన్న విద్యార్థులకు కూడా మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పద్మ, అన్నపూర్ణ, జానకి, సునీత, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భీమిలి ఇండోర్ స్టేడియం అభివృద్ధికి అసోసియేషన్ ఏర్పాటు

విశాలాంధ్ర - భీమిలి: భీమిలి ఇండోర్ స్టేడియం అభివృద్ధికి స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు కుమారుడు గంటా రవితేజ అధ్యక్షులుగా, సన్ స్కూల్ కరస్పాండెంట్ కైతపల్లి శ్రీనివాస్ ముఖ్య సలహాదారుగా భీమిలి ఇండోర్ స్టేడియం అసోసియేషన్ (బిసా) ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి సంబంధించిన లోగోను భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, గంటా రవితేజ శనివారం ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు కారి ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఇండోర్ స్టేడియం సమస్యలు భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, బిసా గౌరవ అధ్యక్షులు గంటా రవితేజ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ ఇండోర్ స్టేడియం అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, సింథటిక్ కోర్టు త్వరితగతిన ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, చిరంజీవి రాయల, అసోసియేషన్ కార్యదర్శి ఫాల్గుణ, కోశాధికారి వర్మ, ఉపాధ్యక్షులు రాజేటి బసవ కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శి కాళ్ళ సన్నీ, సభ్యులు ముసునూరి సూర్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అవంతిలో "ప్రగ్యాన్ 2కె25"

విశాలాంధ్ర - తగరపువలస: అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్), తగరపువలస క్యాంపస్‌లో అవంతి పాలిటెక్నికల్ కాలేజీ ఆధ్వర్యంలో "ప్రగ్యాన్ 2కె25" స్టేట్ లెవెల్ సాంకేతిక ఉత్సవమును శనివారం అతిథులతో జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు చెందిన వివిధ పాఠశాలల నుండి సుమారు 1200 మంది విద్యార్థులు వారు తయారుచేసిన సాంకేతిక నమూనాలతో హాజరయ్యారు. ఈ కార్యక్రమములో అవంతి విద్యా సంస్థల అధినేత, మాజీ మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ టెక్నికల్ విద్య వలన ప్రస్తుత సమాజంలో ఎన్నో ఉద్యోగావకాశములు అందుబాటులో ఉన్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. సిహెచ్. మురళీకృష్ణ , ప్రిన్సిపాల్, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల, భీమునిపట్నం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అవంతి కళాశాలలో ప్రతి సంవత్సరం సాంకేతిక సదస్సులు , ఇటువంటి సాంకేతిక సదస్సులు వలన మీలో సృజనత్మాకత వెలుగులోనికి వస్తుందని, మీ ఆలోచనలు అనేవి భిన్నంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ సిస్టర్ తనూజ, ఎమ్.ఎస్. రావు , జనరల్ మేనేజర్, దివీస్ లేబరేటరీస్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. మురళీకృష్ణ , డైరెక్టర్ డా.ఎ. చంద్రశేఖర్ , పాలిటెక్నిక్ ఇంచార్జి ప్రిన్సిపాల్ జగదీశ్వర రావు , శేషు ఆమిటి పాల్గొన్నారు.

బాల్యవివాహాలు నమోదైనట్లు తెలిస్తే వెంటనే కఠిన చర్యలు

విశాలాంధ్ర - భీమిలి: భీమునిపట్నం ఎస్ఓఎస్ చిల్డ్రన్స్ విలేజ్‌లో బాల్య వివహ ముక్తి భారతలో భాగంగా బాల్య వివాహ నిర్మూలనపై సంకల్ప ప్రతిజ్ఞ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా బాలల సంరక్షణ అధికారి (డీసీపీవో) కె.హరికృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామాల్లో ఎక్కడైనా బాల్య వివాహాలు నమోదైనట్లయితే వెంటనే చైల్డ్ మ్యారేజ్ ప్రొహిబిషన్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. అలాగే అమ్మాయిలకు 18 ఏళ్ల నిండాలని అబ్బాయిలకు 21 వకేళ్ళు నిండాలని అలా నిండకుండా పెళ్లి చేయడం బాల్యవాహం అవుతుందని ఇది చట్ట విరుద్ధం అని నేరమని సూచించారు. అలా జరిగితే పెళ్లి రద్దు చేసే అవకాశం ఉంటుందని అందులో పాల్గొనే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలియజేయడం జరిగింది. వీరితోపాటు జిల్లా చైల్డ్‌లైన్ కేస్ వర్కర్ అంబేద్కర్ కూడా ప్రత్యేక వక్తగా పాల్గొన్నారు. గ్రామ ఇన్‌ఛార్జ్ సి. మనికందన్, జిల్లా బాలల సంరక్షణ అధికారి కే హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డా. బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం: విశాఖపట్నం పోర్ట్ అథారిటీ (వీపీఏ) ఆధ్వర్యంలో భారత రత్న డా. బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతిని శనివారం కాన్వెంట్ జంక్షన్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వీపీఏ ఎస్సీ/ఎస్టీ అధికారుల సంక్షేమ సంఘం, ఉద్యోగుల సంఘాలు నిర్వహించగా, సంఘ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ సందర్భంగా పోర్ట్ ముఖ్య నిఘా అధికారి టి.అరుణ్ ప్రసాద్, ఐఈఎస్, వివిధ విభాగాధిపతులు, అధికారులు, సిబ్బందితో కలిసి డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. సమాజంలోని పేద, బలహీన వర్గాల అభ్యున్నతికి డా. అంబేద్కర్ జీవితాంతం కృషి చేసిన విషయాన్ని ఆయన పునరుద్ఘాటించారు.

ఏపీఈపీడీసీఎల్‌లో

భారతరత్న డా. భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) కార్పొరేట్ కార్యాలయంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. సీతమ్మధారలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న డా. బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహానికి సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పృధ్వీతేజ్ ఇమ్మడి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్స్ డైరెక్టర్ టి.వి. సూర్య ప్రకాశ్, ప్రాజెక్ట్స్ హెచ్.ఆర్.డి డైరెక్టర్ టి. వనజ, ఫైనాన్స్ డైరెక్టర్ ఎస్. హరిబాబు, సీజీఎంలు వి. విజయలలిత, బి. అశోక్ కుమార్, డి. సుమన్ కళ్యాణి,ఎల్. మహేంద్రనాథ్, ఎస్. రాజాబాబు, పి. శ్రీనివాస్, జనరల్ మేనేజర్లు, ఇతర అధికారులు మరియు కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

46వ వార్డులో

46వ వార్డ్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటు మూరి సతీష్, కోఆప్షన్ మెంబర్ సేనాపతి అప్పారావు తదితర వార్డ్ కార్యకర్తలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు. విగ్రహానికి పూలమాలలు వేసి, బాబాసాహెబ్ చూపిన సమానత్వం, న్యాయం, ప్రజాస్వామ్యం వంటి విలువలను అందరూ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు బలిరెడ్డి గోవిందరాజు, కె.చిన్నా, కె.శ్రీను, ఎన్.ఈశ్వరరావు, దూది నర్సింగరావు, బోట్ల రాజు, ఎస్ రామారావు, కె.రామారావు, అప్పలరెడ్డి, విజయలక్ష్మి, దేవి, పొలరాజు, శివ స్థానికులు అభిమానులు పాల్గొన్నారు.

జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో

సమాజంలో అన్ని వర్గాలకు సమానత్వం కల్పించేందుకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఎంతో కృషి చేశారని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తితో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి సూపరింటెండెంట్‌లు రియాజ్, శ్రీనివాస్, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈపీడీసీఎల్ ఆపరేషన్ జోన్ 1లో

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ జోన్ 1కార్యాలయములో శనివారం సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ జోన్ 1 పోలాకి శ్రీనివాసరావు, జూనియర్ అకౌంట్స్ ఆఫసర్ అకౌంట్స్ అసిస్టెంట్ ఇంజనీర్ టెక్నికల్ జూనియర్ ఇంజనీర్ , సీనియర్ అసిస్టెంట్స్, జూనియర్ అసిస్టెంట్స్, విద్యుత్ ఉద్యోగులు, డివిజన్ కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

గాజువాక : దేశ ప్రజల హక్కుల కోసం డా. బి.ఆర్ .అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని స్టీల్ ప్లాంట్ జనరల్ మేనేజర్ (హెచ్.ఆర్) ఎం. మధుసూదన్ రావు అన్నారు. శనివారం ఉదయం ఉక్కు నగరం సెక్టార్ బి 6 లో డా. బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి మధుసూదన్ రావు ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. స్టీల్ ప్లాంట్ ఎస్సీ.ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు బి.తౌడ న్న, బయ్యే మల్లయ్య , నాయకులు ఎస్.మోహన్ బాబు, గణేష్ మోరీ , డి. సంపూర్ణం , అత్తోట సురేష్ బాబు , పనీంద్ర బాబు , వెంకటేశ్వర రావు ,దాసరి సురేష్ బాబు పాల్గొన్నారు.

వీఎస్పీ ఎస్సీ.ఎస్టీ సంఘం కార్యాలయం వద్ద ...

భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా స్టీల్ ప్లాంట్ ఎస్సీ లైజన్ అధికారి నల్లి సుందరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వి.ఎస్.పి ఎస్సీ ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్ష,కార్యదర్శులు బి.తౌడన్న, బయ్యే మల్లయ్య, ,ఎస్టీ లైజన్ అధికారి బాబు నాయక్ , నాయకులు ఎస్. మోహన్ బాబు, పనీంద్ర బాబు , దాసరి సురేష్ బాబు, డి.సంపూర్ణం ,వెంకటేశ్వర్లు ,గణేష్ మోరీ పాల్గొన్నారు.

పెదగంట్యాడ: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏపీసీసీ అధికార ప్రతినిధి మరియు ఏపీ తెలంగాణ స్టేట్ ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ జెర్రిపోతుల ముత్యాలు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఉరుకూటి అచ్చిబాబు, వార్డు అధ్యక్షులు యరబాల భూలోక, ఏం.ఎస్ వర్మ, కట్టా అప్పారావు,శనివాడ వీరారావు, హరిబాబు, సేనపతి పెంటరావు, సరీఫ్, ఆనంద్, ఎన్.అప్పారావు పాల్గొన్నారు.

తగరపువలస: భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా యస్సి సెల్ నాయకులు పందిరి విజయ్ - సిమ్మల ప్రశన్న ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా తగరపువలస సెంటర్ తో పాటు బంగ్లామెట్ట, విల్సన్ పేట, కొండ పేటలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకి నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ బావజాలంకు ,ఆశయాలకు ఆకర్షితులైన జగ్గుపల్లి ప్రసాద్ యస్సి కోలనీ పిల్లలకు పుస్తకాలు - పరిక్ష అట్టలు - పెన్నలు పెన్సిల్‌లు పంపిణి చేసారు. ఉత్తరాంధ్ర దళిత నాయకులు (మాల మహానాడు వ్యవస్థాపకులు) భాగం గోపాలరావు మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యం,సమానత్వం,సామాజిక న్యాయం అనే భావాజాలాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నది అలనాడు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అన్నారు. కార్యక్రమంలో సదానంద్, రాష్ట్ర దళిత నాయకులు భాగం గోపాలరావు - 1వ వార్డు కార్పోరేటర్ ప్రతినిది అక్కరమాని రామానాయుడు, జీరు వెంకట రెడ్డి,బింగి హరి కిరణ్ రెడ్డి ,జగ్గుపల్లి ప్రసాద్, సదా నంద్, శిల్లా కరుణాకర్ రెడ్డి, ఉప్పాడ నాగేశ్వరరావు, వెంపాడ రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం: భారతరత్న, రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి పద్మనాభం మండలం లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల బిజెపి అధ్యక్షురాలు తమటపు నాగమణి మరియు మండల బిజెపి నేతలు ఉపాధ్యక్షులు మచ్చ సోమేశ్వరరావు, పాలూరి కృష్ణారావు, హంస మహేష్, ప్రధాన కార్యదర్శులు కలగర్ల పేరరాజు, సిరిపురపు వెంకటరావు, బుగత రాము, మొదలగు నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు, మరియు పాండ్రంగి గ్రామంలో మచ్చ సోమేశ్వరరావు ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం జరిగాయి. దేశానికి వారు చేసిన సే వలను నేతలు కొనియాడారు.

విశాఖ సిటీ: అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిలుస్తారని జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కేకే రాజు అన్నారు. శనివారం వైయస్సార్సీపి జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు బోని శివరామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా పార్టీ కార్యాలయంలో, దాబాగార్డెన్స్ లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలోని ప్రతి వర్గానికి సమాన హక్కులు సమాన అవకాశాలు అందేలా రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడు అని కొనియాడారు. ఆయన చూపించిన మార్గం మన దేశ అభివృద్ధికి పునాది అని అన్నారు. అంబేద్కర్ సిద్ధాంతాలను పాటించడం ద్వారా వైయస్ జగన్మోహన్ రెడ్డి నిజమైన సామాజిక న్యాయాన్ని అమలు చేశారన్నారు. కార్యక్రమంలో సమన్వయకర్త మొల్లి అప్పారావు, మాజీ శాసన సభ్యులు తైనాల విజయకుమార్, మాజీ మేయర్ గోలగాని హరి వేంకట కుమారి, ఎస్.ఇ.సి సభ్యులు సిఎంఏ జహీర్ అహ్మద్, సతీష్ వర్మ, సంయుక్త కార్యదర్శి తాడి జగన్నాథ రెడ్డి, రాష్ట్ర జోనల్ విభాగాల అధ్యక్షులు బొల్లావరపు జాన్ వెస్లీ, పెర్లా విజయ్ చందర్, ద్రోణం రాజు శ్రీ వాత్సవ్ తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి : సమాజంలో బడుగులకు రాజ్యాధికారం లభించడమే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు నిజమైన నివాళి అని బిజెపి బీసీ నేత మూల వెంకటరావు పేర్కొన్నారు. అంబేద్కర్ 69 వ వర్ధంతి సందరేగా శనివారం ఉదయం నగరంలోని ఎల్ఐసి బిల్డింగ్ దగ్గర గల అంబెద్కర్ విగ్రహానికి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ములకలపల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు పరశురామరాజు, సీనియర్ నాయకులు సాగి కాశీవిశ్వనాథ రాజు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగం ధనేశ్వర రావు, పొలిమేర శ్రీనివాస రావు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అత్తిలి శంకర రావు, విజయబాబు, జిల్లా కార్యదర్శి లెంక శ్రీరామ్, తిరుకోటి భారతి, ఎస్సీ మోర్చా నాయకులు కణితి విజయలక్ష్మి, చొక్కాకుల రాంబాబు, కట్ట పద్మ, కోడూరి సంజీవరావు తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మూల వెంకటరావు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో అంబేద్కర్ కు అత్యంత ప్రాముఖ్యం ఉందని, రాజ్యాంగ నిర్మాతగా, గొప్ప సంఘ సంస్కర్తగా సమ సమాజం కోసం అహర్నిశలు పాటు పడ్డారని కొనియాడారు. స్త్రీలకు సమానత్వం లభించినప్పుడే సమాజ సంస్కరణ సాధ్యమవుతుందని అంబేద్కర్ తరచూ చెప్పే వారిని గుర్తు చేశారు. అలాగే దేశ ప్రజలలో సోదర భావం కొరవడందని అంబేద్కర్ భావించే వారన్నారు. అయితే అంబేద్కర్ ఆశయాలు నేటికీ పూర్తిగా నెరవేరలేదని ఆవేదన కల్పించారు. 21 శతాబ్దంలో 120 కోట్ల జనాభా గల భారతదేశంలో అందుకు తగ్గట్టుగా టాయిలెట్లు అందుబాటులో లేవని పేర్కొన్నారు. దేశంలో 63% పైగా ప్రజలకు టెలిఫోన్ సౌకర్యం ఉన్నప్పటికీ కనీస అవసరమైన మరుగుదొడ్లు అందుబాటులో లేవని వాపోయారు ప్రభుత్వాలు అన్ని వర్గాలు ప్రజలకు కనీసం కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. దీనికోసం నరేంద్ర మోడీ సంకల్పించిన స్వచ్ఛభారత్ ఆకాంక్షను ప్రజల్లో రగిలించాలని తద్వారా సంపూర? ఆరోగ్యవంతమైన భారతావని ఆవిశపిస్తుందని మూల వెంకట స్పష్టం చేశారు.

మ్యాచ్‌ను వీక్షించిన ప్రముఖులు

విశాలాంధ్ర - కొమ్మాది: హోం మంత్రి అనిత, ఎంపీలు కలిశెట్టి అప్పల నాయుడు, ఎమ్.భరత్ కుమార్ ఇండియా-సౌతాఫ్రికా మ్యాచ్ వీక్షించిచారు. ఐ.డి.ఎఫ్.సి ఫస్ట్ బ్యాంక్ సిరీస్ లో భాగంగా భారత్-దక్షిణాఫ్రికా మధ్య శనివారం జరిగిన మూడో వన్డే మ్యాచ్ ను హోం మినిస్టర్ వంగలపూడి అనిత, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, విశాఖపట్నం ఎంపీ ఎమ్.భరత్ కుమార్ , టిడిపి విశాఖ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి వీక్షించారు. వీరికి ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు సాదర స్వాగతం పలికారు. అనంతరం వీరంతా కలిసి మ్యాచ్ ను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ కోశాధికారి దండమూడి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ బండారు నరసింహారావు, బిసిసిఐ అపెక్స్ కౌన్సిల్‌లో భారత క్రికెటర్ల సంఘం (ఐసీఏ) ప్రతినిధి చాముండేశ్వరినాథ్ , స్టేడియం చైర్మన్ ప్రశాంత్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

వాణిజ్య పన్నుల శాఖ సంయుక్త కమిషనర్ -1గా పి.బి.వల్లి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: వాణిజ్య పన్నుల శాఖ, విశాఖపట్నం 1వ డివిజన్ సంయుక్త కమీషనర్‌గా పి.బి.వల్లి బాధ్యతలు స్వీకరించారు. ఉప కమీషనర్‌గా పనిచేస్తున్న పి.బి.వల్లిని పదోన్నతిపై సంయుక్త కమీషనర్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. పి.బి.వల్లిని డివిజన్ పరిధిలో సహాయక కమీషనర్లు సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పి.బి.వల్లి మాట్లాడుతూ అధికారులకు 2025-26 ఆర్థిక సంవత్సరం పన్నుల లక్ష్య సాధనకు ప్రణాళికను వివరించారు. జి.ఎస్.టి. సంస్కరణలు , పన్నుల రాబడి దృష్ట్యా రాష్ట్రంలో విశాఖపట్నం 1వ డివిజన్ కీలకమైందని తెలిపారు.

వాణిజ్య పన్నుల శాఖ ఉప కమిషనర్‌గా హరీష్ కుమార్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: వాణిజ్య పన్నుల శాఖ, విశాఖపట్నం 1వ డివిజన్ ఉప కమీషనర్‌గా ఎం.హరీష్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. రీజనల్ జి.ఎస్.టి. ఆడిట్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీస్, తిరుపతి సహాయక కమీషనర్గా పనిచేస్తున్న ఎం.హరీష్ కుమార్ ని పదోన్నతిపై ఉప కమీషనర్గా విశాఖపట్నంలో రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఎం. హరీష్ కుమార్ డివిజన్ పరిధిలో సహాయక కమీషనర్లు సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎం.హరీష్ కుమార్ అధికారులకు 2025-26 ఆర్థిక సంవత్సరం పన్నుల లక్ష్య సాధనకు ప్రణాళికను వివరించారు.

వైసీపీ అంగనవాడి విభాగం రాష్ట్ర ఉపాధ్యాక్షరాలిగా పిళ్ళా సుజాత

విశాలాంధ్ర - కొమ్మాది: వైసీపీ అంగనవాడి విభాగం రాష్ట్ర ఉపాధ్యాక్షరాలిగా భీమిలి నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర నగరాల కార్పొరేషన్ మాజీ చైర్పర్సన్ పిళ్ళా సుజాత ను వైఎస్ఆర్సిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి నియమించారు. తన నియామకం పట్ల పిళ్ళా సుజాత హర్షం వ్యక్తం చేస్తూ పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని తెలియజేస్తూ ఈ పదవి రావడానికి కారణమైన పదవి పార్టీ అధ్యక్షులు వైయస్సార్సీపి జాతీయ అధ్యక్షులు శ్రీ వై.ఎస్ జగన్మోహన్ రెడ్డికి, ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కో -ఆర్డినేటర్ కురసాల కన్నబాబుకి, విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, భీమిలి ఇంచార్జ్ మజ్జి శ్రీనివాస్ రావు (చిన్న శ్రీను)కి, ఎమ్మెల్సీ బొత్స సత్తిబాబుకి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణికి, వైఎస్ఆర్సిపి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కేకే రాజుకి ధన్యవాదాలు తెలిపారు.

ఏసీఏ తరుపున ఇండియా క్రికెట్ క్రీడాకారులకు జ్ఞాపికలు బహుకరణ





విశాలాంధ్ర - కొమ్మాది: రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కోచ్ గంబీర్‌లకు ఏసీఏ ప్రెసిండెంట్ కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు జ్ఞాపికలు అందించారు. ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఐ.డి.ఎఫ్.సి ఫస్ట్ బ్యాంక్ సిరీస్ లో భాగంగా దక్షిణాఫ్రికా తో మూడో వన్డే తలపడేందుకు విచ్చేసిన ఇండియా క్రికెట్ టీమ్ కు ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు స్వాగతం పలికారు. అనంతరం సీనియర్ ప్లేయర్స్ ఓపెనర్ బ్యాట్స్ మెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాట్స్ మెన్ విరాట్ కోహ్లీ, కోచ్ గౌతమ్ గంభీర్‌లకు ఏసీఏ తరుపున జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సి.వో.వో గిరీష్ డోంగ్రీ, ఏసీఏ స్టేడియం చైర్మన్ ప్రశాంత్, ఏసీఏ వైస్ ప్రెసిడెంట్ బండారు నరసింహారావు, కోశాధికారి దండమూడి శ్రీనివాసరావు, ఏసీఏ కౌన్సిలర్ విష్ణు దంతు, బిసిసిఐ అపెక్స్ కౌన్సిల్‌లో భారత క్రికెటర్ల సంఘం (ఐసీఏ) ప్రతినిధి చాముండేశ్వరినాథ్ లతో పాటు ఏసీఏ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శ్‌లో నాంది ఫౌండేషన్ సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ

విశాలాంధ్ర - పెందుర్తి: స్థానిక ఆదర్శ డిగ్రీ కళాశాలలో ఏపీ ఎస్ ఎస్ డి సి, నాంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు సాఫ్ట్ స్కిల్స్ లో శిక్షణ ఘనంగా జరుపబడిందని ప్రిన్సిపాల్ ఎన్.ఈ ఫ్లోరా తెలియజేశారు. ఈ సందరేగా ఆదర్శ డిగ్రీ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ టి. థియోఫిలస్ మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీ తో పాటు ఉద్యోగం సంపాదించడానికి కావలసిన నైపుణ్యాలు నేర్చుకోవాలని, ముందు చూపుతో వారికి ఏపీ ఎస్ ఎస్ డి సి, నాంది ఫౌండేషన్ వారితో వారం రోజులు 9 గంటల నుండి 4గంటల వరకు మహేంద్ర ప్రైడ్ క్లాసెస్ సాఫ్ట్ స్కిల్స్ ప్రత్యేక శిక్షణ 60 విద్యార్థినిలకు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఇందులో సెల్ఫ్ అవేర్నెస్, బాడీ లాంగ్వేజ్, రెజ్యూమ ప్రిపరేషన్, ఇంటర్వ్యూ ఎలా చేయాలి, వర్క్ ప్లేస్ లో ఎథిక్స్ ఎలా పాటించాలి అనే వాటిపై విద్యార్థినిలకు ట్రైనర్ జీవన్ కుమార్ ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. నాంది ఫౌండేషన్ను ట్రైనర్ జీవన్ కుమార్ను మెమొంటోతో కరస్పాండెంట్ సత్కరించారు. ఏపీ ఎస్ ఎస్ డి సి, నాంది ఫౌండేషన్ మహేంద్ర ప్రైడ్ క్లాసెస్ సాఫ్ట్ స్కిల్స్ ప్రత్యేక శిక్షణను ఏపీ ఎస్ ఎస్ డి సి స్వప్న పర్యవేక్షించారు.

క్రికెట్ మ్యాచ్‌కు హాజరైన ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర - పీఎం పాలెం: మంత్రి, ఎమ్మెల్యేలతో కలిసి మ్యాచ్ క్రికెట్ మ్యాచ్ ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ వీక్షించారు. స్టేడియంలో మ్యాచ్‌ను ఆసక్తిగా మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు కాగిత కృష్ణప్రసాద్, వెనిగండ్ల రాము, వర్లకుమార్ రాజా తిలకించారు. ఐ.డి.ఎఫ్.సి ఫస్ట్ బ్యాంక్ సిరీస్‌లో భాగంగా భారత్-దక్షిణాఫ్రికా మధ్య వైజాగ్ ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో శనివారం జరిగిన మ్యాచ్‌ను ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్.ఆర్.ఐ సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, పెడన నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, గుడివాడ నియోజకవర్గ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యే వర్లకుమార్ రాజా లతో కలిసి ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ తిలకించారు. మ్యాచ్ నిర్వహణ కోసం ఏసీఏ చేసిన భద్రతా ఏర్పాట్లు, ప్రేక్షకుల కోసం కల్పించిన వసతులపై మంత్రి కొండపల్లి, ఎమ్మెల్యేలు సంతృప్తి వ్యక్తం చేశారు.

విశాలాంధ్ర
పేజి : 3
విశాఖపట్నం
ఆదివారం 7, డిసెంబర్ 2025

గ్రామ గ్రామాన అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర పద్మనాభం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేస్తూ ఘన నివాళి అర్పించిన పద్మనాభం మండల ఎంపీపీ కంటుబోతు రాంబాబు,విశాఖ జడ్పీ వైస్ చైర్మన్ గిరిబాబు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీపీ కంటిపోతు రాంబాబు మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల ప్రజలకు రిజర్వేషన్ కల్పించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా నిలిచారని పద్మనాభం మండల ఎంపీపీ కంటుబోతు రాంబాబు అన్నారు.భారతదేశంలో ప్రతి పౌరుడు స్వతంత్రంగా స్వేచ్ఛగా జీవిస్తున్నాడు అంటే ఆయన చేసిన కృషి వల్లనే అందుకే ఆయనకు స్మరించుకొని నివాళులు అర్పించడం మన బాధ్యత అన్నారు.ప్రతి భారత పౌరుడు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఈ అసమానత్వం పోయి సమానత్వం వస్తుందని అన్నారు. ఈనాడు అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకుని ప్రతి భారత పౌరుడు ఆయనకు ఘన నివాళులు అర్పించాలని అన్నారు.సమాజంలో అన్ని వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసి రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నేటి యువత పనిచేయాలని అన్నారు.రాజ్యాంగ ఫలాలు పొందుతున్న ప్రతి ఒక్కరు అంబేద్కర్ చూపిన మార్గంలో పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు,వైఎస్ఆర్సిపి నాయకులు సత్యనారాయణ, పైడిరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోరాటయోధుడు అంబేద్కర్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం కైలాస పురంలో శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉద్యానవనంలో వీపీఏ సిహెచ్ డి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ట్రాఫిక్ డిపార్ట్మెంట్) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అధ్యక్షులు మచ్చ కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు ముఖ్య అతిథులుగా సీనియర్ అడ్వర్టైజ్ ట్రాఫిక్ మేనేజర్ సిహెచ్ అవతారం నాయుడు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి గజమాలతో నివాళు లర్పించి అనంతరం అనంతరం సభ జరిపించారు సభలో అవతారం నాయుడు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఏ విధంగా అయితే ప్రభుత్వాలతో పోరాడి హక్కులు పొందారో ఆయనను ఆదర్శంగా తీసుకుని కార్మికులందరూ కూడా యూనిట్ గా ఉండి మీ హక్కుల్ని పోరాడి సాధించుకోవాలని తెలిపారు .అలాగే విశిష్ట అతిథులు అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ పి. అప్పలరాజు, అసిస్టెంట్ సెక్రెటరీ ఆర్ శంకర్ ,మరో అతిథి రాఘవేంద్ర అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పెనుమల లింగమూర్తి, ట్రెజరర్ డి.ఎస్.రావు ,ఉపాధ్యక్షులు బి.బి. పడాల్, వి. బాలాజీ ,టి. కనకారావు, జాయింట్ సెక్రెటరీ లు బి .బసవేశ్వర రాజు ,బి. రామకృష్ణ, ఎం. రామకృష్ణ, ఎం శ్రీనివాసరావు, ఆర్. పైడిరాజు, పి.వి. రమణ, ఓ. సత్తిబాబు, డి. లోకేశ్వరరావు ,డి. ఆనంద్ తదితర సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

అంబేద్కర్ కాలనీలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - భీమిలి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం భీమిలి మార్కెట్ కమిటీ యార్డ్ ఎదురుగా గల అంబేద్కర్ కాలనీలో ఉత్తరాంధ్ర దళిత నాయకులు భాగం గోపాలరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర నాగసంకం డైరెక్టర్ గాదు సన్యాసినాయుడు ప్రత్యేక ఆహ్వానితులుగా మూడవ వార్డు తెలుగుదేశం అధ్యక్షులు గొలగాని నరేంద్ర కుమార్ ఒకటవ వార్డ్ జనసేన అధ్యక్షులు శ్రీమతి పరిమి భువనేశ్వరి సీనియర్ వైసీపీ నాయకులు చిల్ల కరుణాకర్ రెడ్డి మూడో వార్డు తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి కనకల అప్పలనాయుడు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథి గాదు సన్యాసినాయుడు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా ఈనాడు అట్టడుగున్నున్న వర్గాలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందుతున్నారు మూడో వార్డు తెలుగుదేశం అధ్యక్షులు నరేంద్ర కుమార్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల హృదయాలలో అంబేద్కర్ నిర్మస్మరణీయుడని అన్నారు. ఒకటో వార్డు జనసేన అధ్యక్షురాలు శ్రీమతి పరిమి భువనేశ్వరి మాట్లాడుతూ ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముందు చూపుతో పార్లమెంట్లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లు ఈనాటికి అమల్లోకి వచ్చాయని అన్నారు వైసిపి సీనియర్ నాయకులు చిల్ల కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ అందరు వాడని ప్రపంచ పటంలో అతని పేరు చిరస్థాయిగా నిలుస్తుందని అన్నారు కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉత్తరాంధ్ర దళిత నాయకులు భాగం గోపాలరావు మాట్లాడుతూ అంబేద్కర్ కలలుగన్న సాంఘిక సమానత్వం సాధించిన నాడే అంబేద్కర్ కు నిజమైన నివాళి కాగలదని అన్నారు ఈ కార్యక్రమంలో 3 వార్డు కంచర్ల కామేష్, వియ్యపు పోతురాజు, సీరం మహేష్ రెడ్డి, యూనిట్ కొసరపు పెద్దల్లా, టిడిపి సీనియర్ నాయకులు గండిపోయిన పోలిరాజు, చిట్టి బోయిన రాము పిల్లా తాతారావు,మొ కర జగన్నాథం, గంగు ఆనంద, అవాల సూరిబాబు, కొండ్రు రామస్వామి, నక్కెళ్ళ పెద్ద వెంకటేశ్వరరావు గుండాస్ అరవింద్ కుమార్, సారి పిల్లి సురేష్, బొడితిబోయిన గౌరి మహిళలు దళిత నాయకులు పాల్గొన్నారు.

సేంద్రీయ రైతులు మన రాష్ట్రానికి ఆస్తి

- మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: సేంద్రీయ రైతులు మన రాష్ట్రానికి ఉన్న ఆస్తి అని ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఇ, సెర్ప్ తదితర శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఉదయం విశాఖపట్నం లోని ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ప్రకృతి పంటల మేళాను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పబ్లిక్, ప్రైవేట్, పార్ట్నర్షిప్ ప్రోగ్రామ్ ద్వారా చాలా ప్రాజెక్ట్ ముందుకు తీసుకు వెళ్తున్నామన్నారు. రైతులకు చేయూత ఇవ్వడం లో తమ ప్రభుత్వం ముందుకు తీసుకు వెళ్తున్నామన్నారు. గ్రామీణ రైతుల ఎఫ్ పిఒల ద్వారా గ్లోబల్ నెట్ వర్క్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రకృతి రైతులకు, ప్రకృతి వంటలతో ఉత్పత్తులను తయారు చేసే వారికి చేయూత ఇస్తాం అని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏపి ఫుడ్ ప్రాసెసింగ్ విభాగం సెక్రటరీ చిరంజీవి చౌదరి, రైతు సాధికారత సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయకుమార్, నాబార్డ్ రిటైర్డ్ ఎం డి సూర్య కుమార్, భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ కార్యదర్శి జలగం కుమారస్వామి, అవని ఆర్గానిక్స్ ఉషా గజపతి రాజులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికారత సంస్థ ఉత్తరాంధ్ర ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ బాబూరావు నాయుడు, విశాఖ డిప్యూటీ కలెక్టర్ పేరి రామకృష్ణ, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, కార్యదర్శి పాలెం అశోక్, ప్రకృతి రైతులు పివిఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బిఐఈఆర్ కొత్త మ్యూచువల్ ఫండ్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - విశాఖపట్నం: స్టేర్‌బ్యాంక్, రష్యా యొక్క అతిపెద్ద బ్యాంక్ ఫస్ట్ అసెట్ మేనేజ్మెంట్ కలిసి ఫస్ట్-ఇండియా అనే కొత్త మ్యూచువల్ ఫండ్‌ను ఆవిష్కరించాయి. ఈ ఫండ్ నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ ఆఫ్ ఇండియా యొక్క ప్రధాన సూచిక నిఫ్టీ 50 ఇండెక్స్ పనితీరును అనుసరించే పెట్టుబడి అవకాశాలను అందిస్తుంది. ఈ ప్రారంభాన్ని మిస్టర్ హెర్మన్ గ్రెఫ్, స్బేర్‌బ్యాంక్ సిఇఒ మరియు ఎగ్జిక్యూటివ్ బోర్డ్ ఛైర్మన్, తన భారత పర్యటనలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రకటించారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు అత్యంతగా అనుసరించే ఈక్విటీ సూచికలలో నిఫ్టీ 50 ఒకటి. భారత ఆర్థికవ్యవస్థలోని 15 కీలక రంగాలను ప్రతినిధ్యం చేస్తూ, ఎన్ఎస్ఈలో జాబితా చేయబడిన 50 లార్జ్-క్యాప్, అధిక లిక్విడిటీ గల కంపెనీలు ఈ సూచికలో ఉంటాయి. భారతదేశంలోనే నిఫ్టీ 50ని అనుసరించే 45కిపైగా పాసివ్ ఫండ్లు ఉండగా, అంతర్జాతీయంగా మరొక 22 పాసివ్ ఫండ్లు ఈ సూచికను ట్రాక్ చేస్తాయి. 1996లో ప్రారంభమైన నిఫ్టీ 50, వచ్చే 2026 ఏప్రిల్ 22న తన 30వ వార్షికోత్సవాన్ని జరుపుకోబోతోంది. "నిఫ్టీ 50ను అనుసంధానించిన పెట్టుబడి పరిష్కారాలను ప్రారంభిస్తున్న స్బేర్‌బ్యాంక్‌కు మేము మద్దతు అందిస్తున్నందుకు ఆనందంగా ఉంది. ఇవి రష్యన్ పెట్టుబడిదారులకు భారత ఈక్విటీ వృద్ధికి సరళమైన మరియు నమ్మదగిన ప్రాప్తిని అందిస్తూ, రెండు దేశాల మధ్య మూలధన ప్రవాహాలను బలోపేతం చేస్తాయి. ఈ కార్యక్రమం భారత మార్కెట్లపై ఉన్న బలమైన నమ్మకాన్ని ప్రతిబింబించడమే కాకుండా, భారత%--%రష్యా ఆర్థిక సహకారాన్ని మరింత బలపరుస్తుంది. లిక్విడిటీ మరియు పారదర్శకతను పెంపొందించడంలో, మార్కెట్ కనెక్టివిటీని మెరుగుపరచడంలో, రెగ్యులేటరీ మరియు పెట్టుబడిదారుల రక్షణ ప్రమాణాలకు మద్దతు ఇవ్వడంలో, రెండు దేశాల పెట్టుబడిదారులకు కొత్త అవకాశాలను తెరవడంలో స్బేర్‌బ్యాంక్‌తో కలిసి పని చేయడంలో కట్టుబడి ఉంది. హెర్మన్ గ్రెఫ్, ఎగ్జిక్యూటివ్ బోర్డ్ ఛైర్మన్, స్బేర్‌బ్యాంక్: "మేము మా రష్యన్ ఖాతాదారులకు ఇప్పుడు దక్షిణ ఆసియాలో కొత్త పెట్టుబడి అవకాశాలను అందిస్తున్నాము. మా కొత్త ప్రోడక్ట్, ప్రపంచ ప్రాధాన్య ఆర్థిక మార్కెట్లలో ఒకటైన భారతీయ స్టాక్ మార్కెట్‌కు సులభంగా పెట్టుబడి పెట్టే అవకాశం అందిస్తుంది. ఇప్పటి వరకు, భారతీయ ఆస్తుల్లో నేరుగా పెట్టుబడి చేయాలనుకున్న రష్యన్ పెట్టుబడిదారులకు సూటి మార్గాలు చాలా పరిమితంగా ఉండేవి. ఇప్పుడు, ఈ ప్రోడక్ట్ ద్వారా రెండు దేశాల మధ్య కొత్త, సమర్థవంతమైన ఆర్థిక వంతెనను మేము నిర్మించాము," అని ఆయన అన్నారు.

బీసీసీఐ, అడిడాస్ సరికొత్త టీమ్ ఇండియా 20 ప్రపంచ కప్ 2026 జెర్సీ ఆవిష్కరణ

విశాలాంధ్ర - విశాఖపట్నం: భారత క్రికెట్ జట్టు అధికారిక కిట్ స్పాన్సర్ అయిన అడిడాస్, భారత క్రికెట్ నియంత్రణ మండలితో కలిసి, రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో సరికొత్త టీమ్ ఇండియా 20 ప్రపంచ కప్ 2026 జెర్సీని ఆవిష్కరించింది. ఈ జెర్సీని మొదట భారతదేశం మరియు దక్షిణాఫ్రికా మధ్య జరిగిన వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్ సందర్భంగా ఆవిష్కరించారు. దీనిని స్టేడియంలో ఉన్న ప్రజలు చూశారు, దీని కారణంగా స్టేడియం మొత్తం భారత క్రికెట్ వేడుకలో మునిగిపోయింది. అడిడాస్ బీసీసీఐ ఈ జెర్సీని ఆవిష్కరించడం వెనుక లక్ష్యం అభిమానులను ఆటకు దగ్గరగా తీసుకురావడం, ఈ జెర్సీని ఆటగాళ్ళు, అభిమానులు, దేశం మధ్య ఐక్యతకు శక్తివంతమైన చిహ్నంగా మార్చడం. ఈ కొత్త జెర్సీ బోల్డ్, రెట్రో డిజైన్‌ను ఆధునిక, అధిక-పనితీరు గల సిల్హౌట్‌తో మిళితం చేసింది. 1990 చారల ఇండియా జెర్సీ నుండి ప్రేరణ పొందిన ఈ కిట్ రెట్రో ట్విస్ట్‌తో ఆధునిక నమూనాలను కలిగి ఉంది. 2024 %%20 ప్రపంచ కప్ విజేత జెర్సీ నుండి నెక్‌లైన్ అలాగే ఉంచబడింది. వేడి వాతావరణం కోసం, ఇది అడిడాస్ యొక్క క్లైమాకూల్ మెటీరియల్‌తో బాడీ-మ్యాప్ చేయబడింది, 3%ఇ%-ఇంజనీరింగ్ మెకానికల్ స్ట్రెచ్ ఫాబ్రిక్‌లను కలిగి ఉంటుంది, ఇది చెమటను త్వరగా తుడుచుకుంటుంది. ఆటగాళ్లను ఎక్కువసేపు పొడిగా ఉంచుతుంది. శ్వాసక్రియ కోసం మూడు చిల్లుల గల స్ట్రిప్ టేపులు అందించబడ్డాయి. ప్రతికూల వాతావరణంలో కూడా సరైన వెంటిలేషన్ కోసం ఫాబ్రిక్ మరియు ట్రిమ్‌లపై మెష్ రంధ్రాలు అందించబడ్డాయి. అడిడాస్ ఇండియా జనరల్ మేనేజర్ విజయ్ చౌహాన్ మాట్లాడుతూ అడిడాస్ మా క్రికెటర్లకు ప్రపంచ స్థాయి ప్రదర్శన దుస్తులను అందించడానికి కట్టుబడి ఉంది. ప్రతి జెర్సీ దానిని ధరించే ఆటగాడు లేదా అభిమాని కథను చెబుతుంది. ప్రతి జెర్సీ ఒక వారసత్వాన్ని సూచిస్తుంది. భారత క్రికెటర్ మరియు అడిడాస్ అథ్లెట్ రోహిత్ శర్మ మాట్లాడుతూ "క్రికెట్ అభిమానిగా ఉత్సాహంగా పెట్టుబడిదం నుండి నా దేశానికి ట్రోఫీలు తీసుకురావడం వరకు, నా జీవితమంతా ఆట జ్ఞాపకాలతో నిండి ఉంది. ఈ జెర్సీ భారతదేశంలోని ఎంపిక చేసిన అడిడాస్ స్టోర్లలో, adidas.co.inలో లభిస్తుంది. ధరలు 999 నుండి ప్రారంభమవుతాయి.

అమృత విశ్వ విద్యాపీఠం ఇన్‌టేక్ కోసం ఫేజ్ 2 పిహెచ్‌డి అడ్మిషన్లు 15న ముగింపు

విశాలాంధ్ర - విశాఖపట్నం: అమృత విశ్వ విద్యాపీఠం డిసెంబర్ 2025 ఇన్‌టేక్ కోసం ఫేజ్ 2 పిహెచ్‌డి అడ్మిషన్లు డిసెంబర్ 15, 2025న ముగియనుంది. విశ్వవిద్యాలయం పిహెచ్‌డి స్కాలర్లకు నెలవారీ ఫెలోషిప్‌లను ?30,000 నుండి ?40,000 వరకు మూడు సంవత్సరాల పాటు అందిస్తుంది, ప్రచురణలు, సమావేశ ప్రయాణం, ట్యూషన్ మినహాయింపులు, ప్రయోగశాల, పరిశోధన సౌకర్యాలకు ప్రాప్యతతో పాటు. అమృత తన క్యాంపస్‌లలో డాక్టోరల్ పరిశోధనలకు మద్దతు ఇవ్వడానికి పెటా నిధులను కేటాయిస్తుంది. ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కంప్యూటింగ్, ఫిజికల్ సైన్సెస్, లైఫ్ సైన్సెస్, మెడికల్ సైన్సెస్, సోషల్ అండ్ బిహేవియరల్ సైన్సెస్, హ్యుమానిటీస్, కామర్స్, అగ్రికల్చరల్ సైన్సెస్, ఆర్కిటెక్చర్, మేనేజ్‌మెంట్‌లలో పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లను అందిస్తున్నారు. అమరావతి, అమృతపురి, బెంగళూరు, కోయంబత్తూర్, చెన్నై, ఫరీదాబాద్, కొచ్చి, మైసూరు, నాగర్‌కోయిల్ అనే తొమ్మిది క్యాంపస్‌లలో ప్రవేశాలు అందుబాటులో ఉన్నాయి. దరఖాస్తుదారులు పోస్ట్ గ్రాడ్యుయేట్ చదువులలో కనీసం 60% మార్కులు కలిగి ఉండాలి. నెట్/గేట్/సీఎస్ఐఆర్-అర్హత పొందిన అభ్యర్థులు ప్రత్యక్ష ఇంటర్వ్యూకు హాజరు కావచ్చు, మరికొందరు రాత పరీక్ష తర్వాత ఇంటర్వ్యూకు హాజరు అవుతారు. మరిన్ని వివరాలు, దరఖాస్తులు అమృత.ఎడ్యు వెబ్‌సైట్ లేదా ఇమెయిల్ ద్వారా అందుబాటులో ఉన్నాయి.

రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ అత్యవసర సేవలు ఆరంభం

విశాలాంధ్ర -విశాఖపట్నం : ప్రముఖ పీడియాట్రిక్ మల్టీ స్పెషాలిటీ

పెరినాటల్ కేర్ హాస్పిటల్ రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో కొత్త 24/7 చిల్డ్రన్స్ ఎమర్జెన్సీ మరియు ఓ పి డి సెంటర్‌ను ఈరోజు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ ఈ పిడియాట్రిక్ అత్యవసర సేవలు ఆరంభించడం ద్వారా విశాఖపట్నంలో పీడియాట్రిక్ కేర్ సేవలను విస్తరిస్తోంది. ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు 24/7 అత్యవసర సేవలు మరియు ఓపిడి అపాయింట్మెంట్ ద్వారా, ఈ కేంద్రం ఈ ప్రాంతం అంతటా కుటుంబాలకు సకాలంలో, ప్రత్యేకమైన మరియు సమగ్రమైన పీడియాట్రిక్ సంరక్షణను అందించే సామర్థ్యాలను కలిగి ఉంటుంది రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్య బృందం తెలిపారు. రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ పిల్లల అత్యవసర సేవల కేంద్రం ఆవిష్కరణ సందర్భంగా సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ డాక్టర్ రజని ముఖర్జీ మాట్లాడుతూ, సకాలంలో పిల్లలపై దృష్టి సారించిన అత్యవసర మరియు పెట్ పేషెంట్ సంరక్షణ చికిత్సలను అందించడంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. శిక్షణ పొందిన పీడియాట్రిక్ నిపుణుల సహకారంతో ప్రాథమిక చికిత్సలు మరియు దీర్ఘకాలిక ఆరోగ్య ఫలితాలను గణనీయంగా మెరుగుపరుస్తాయి అన్నారు. ఈ నూతన సేవా కేంద్రం పిల్లల వైద్య అవసరాలను సమర్థవంతంగా మరియు దయార్ద్ర హృదయంతో తీర్చడానికి సంసిద్ధంగా ఉందని ఆమె తెలిపారు. విశాఖపట్నంలో పిల్లల ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయుటకు ఈ అత్యవసర మరియు ఓ పి డి సేవలు దోహదపడుతాయని డాక్టర్ శశ్వత్ మహంతి పేర్కొన్నారు. డాక్టర్ చుప్పన రాగ సుధ, సీనియర్ కన్సల్టెంట్ ప్రసూతి వైద్యులు మరియు గైనకాలజిస్ట్ మాట్లాడుతూ, ఈ సేవలకు బర్త్‌రైట్ బై రెయిన్‌బో హాస్పిటల్స్ మద్దతు ఇస్తుంది, మహిళల మరియు పిల్లల ఆరోగ్య సంరక్షణ సంతానోత్పత్తిలో ప్రత్యేక సేవలను మరియు ప్రపంచ స్థాయి వైద్య నైపుణ్యాన్ని కుటుంబాలకు ముంగిటకు తీసుకురావడం, మెరుగైన ఆరోగ్య ఫలితాలను అందించటం ఈ కేంద్రం లక్ష్యం అన్నారు.

ఘనంగా 'నాట్యం' రజితోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - విశాఖపట్నం: నగరంలోని సీతమ్మధారకు చెందిన 'నాట్యం' నాట్య కళాక్షేత్ర సంగీత, నృత్యం సంస్థ 25వ వసంతాల వేడుక (రజితోత్సవం) కళాభారతి ఆడిటోరియంలో శనివారం సాయంత్రం నయన మనోహరంగా జరిగింది. సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కె. మాధవి, నిర్వాహకులు వెంకట్ ఈ ప్రత్యేక సందరానికి తగ్గట్టుగా విద్యార్థినీ, విద్యార్థులకు చక్కటి తర్ఫీదునిచ్చి 'నాట్యాంజలి' పేరిట గీటురాయి వంటి ప్రదర్శనలను ఏర్పాటు చేసి ఆబాలగోపాలాన్ని మంత్రముగ్ధుల్ని చేశారు. ఆసాంతం భక్తి భరతనాట్య సంప్రదాయ నాట్య కచేరీల బాణీలోనే ప్రదర్శనలు సాగిన కార్యక్రమం వీనుల విందుగా... నాటరాగం/ఆదితాళంలో ఉత్తుకాడు వెంకట సుబ్బయ్య కవి విరచిత ఆనందనర్తన గణపతి....శ్లోకంతో, 12మంది సీనియర్ విద్యార్థినులు గణేశ స్తుతితో ప్రదర్శనకు శ్రీకారం చుట్టి ఆడిటోరియంలో చప్పట్ల వర్షం కురిపించారు. ఆ తర్వాత కల్యాణి రాగం/ మిశ్రచాపు తాళంలో 10 మంది జూనియర్లు ప్రదర్శించిన అలరిప్పు చూడముచ్చటగా ఉంది. మూడో ప్రదర్శనాంశంగా కురంజి రాగం/ ఆదితాళంలో పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్య కృతి ముద్దుగారే యశోద....కు కొరిని, హన్సిక యుగళం ప్రదర్శించిన అంశం ఉత్కంఠ స్థాయిని ఇనుమడింపజేసింది. షణ్ముఖప్రియ రాగం/ ఆదితాళంలో పురంధరదాస విరచిత యాదవ నీబా యడుకులు నందన కృతికి సంస్థ వ్యవస్థాపకురాలు డాక్టర్ కె. మాధవి అభినయించిన తీరు కార్యక్రమానికి తలమానికంగా నిలిచి ప్రేక్షకుల్ని మైమరపించింది. కమలామనోహరి రాగం/ఆదితాళంలో ముత్తుస్వామి దీక్షితార్ విరచిత కంజదళయదాక్షి... కీర్తనకు వి కమల శ్వేతిక, బృందావన సారంగి రాగం/ఆదవాళంలో మహారాజా స్వాతి తిరునాళ్ రచన చెలియే కుంజన మె... సంకీర్తనకు పి. శ్రేష ప్రదర్శించిన పదం భరతనాట్య ప్రతిభాపాటవాలు, కృతులకనుగుణమైన హావభావాలు మెచ్చుకోలుగా సాగాయి. రాగమాలిక/తాళ మాలికలో జూనియర్ చిన్నారులచేత ప్రదర్శింపజేసిన మూషికవాహన.., సరస్వతి నమస్తుభ్యం..., నమస్తేతు మహామాయే..., అంగికం భువనం యస్య... తదితర శ్లోకాలకు ప్రదర్శింపజేసిన హస్త ముద్రలు, అభినయాల వంటి ప్రాథమికాంశాలు ముచ్చటగొలిపాయి. జయజయ దుర్గా... దేవీ స్తుతి, శంకర శ్రీగిరి..., హనుమాన్ చాలీసా.. వంటి ప్రదర్శనలకు ప్రేక్షకుల ప్రశంసలొచ్చాయి. డాక్టర్ మంగళంపల్లి బాల మురళీకృష్ణ విరచిత తిల్లానా.. మంగళం ప్రదర్శనలు మగిశాయి. అతిథులుగా హాజరైన ద డ్యాన్స్ ఇండియా ద్వైమాస పత్రిక సంపాదకులు బి.ఆర్. విక్రమ్ కుమార్, నాట్య కళానిధి బిరుదాంకితులు భాషా వెంకట సుబ్రహ్మణ్యం, నాట్య నిపుణులు కన్నం వి. రమణ రావు, కృష్ణా? రావు, హరేకృష్ణ? ఉద్యమం విశాఖ అధ్యక్షులు డాక్టర్ నిష్కించన భక్త దాస్, జీఆర్కే ప్రసాద్, ఎం.ఎస్. శ్రీనివాస్, హరిరామ మూర్తి, ఉమ్మిడి మహేష్ బాబు తదితరులు లాంఛనంగా జ్యోతి వెలిగించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. నాట్య గురువు కె. వెంకట్ నట్టువాంగ నిర్వహణ, కె. చంద్రరావు గాత్ర సహకారం కార్యక్రమాన్ని అద్భుతం మంచి రసపట్టులో నడిపించింది. టి. చైతన్య మృదంగంపైన, కుమార్ బాబు వయొలిన్‌పైన, హెచ్. రామ చంద్రన్ వాయులీనంపైన చక్కటి వాద్య సహకారం అందించి కార్యక్రమానికి వన్నెలద్దారు. కె. రమ సమకూర్చిన ఆహార్యం, లతీష్ వెలుతురు నిర్వహణ, సీతా శ్రీరామ్ వ్యాఖ్యానం వెరసి అన్నీ బావున్నాయి. విశేష సంఖ్యలో హాజరైన ప్రేక్షకులతో ఆడిటోరియం కళకళలాడింది.